


నేడు ఫర్నిచర్ ఎక్స్పో ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఫర్నిచర్ ఎక్స్పో 2023ను ఈ నెల 7, 8 తేదీలలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షణ్ముగం తెలిపారు. శుక్రవారం వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ మ్యానుఫ్యాక్చర్స్కు సంబంధించిన అన్ని మెటీరియల్స్ టెక్నాలజీస్ మిషనరీ అండ్ ఎక్విప్మెంట్ తో పాటు ఎక్స్పర్ట్స్ తో ఇంట్రాక్షన్ సదుపాయం నిర్వహిస్తామన్నారు. స్థానిక ఏర్ బైపాస్ రోడ్ లోని పిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఏడో తేదీ 7 వ తేదీ పది గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. 8వ తేదీ జరిగే ముగింపు సభకు తుడా చైర్మన్ చంద్రగిరి శాసనసభ్యులు,చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారు, వీరితోపాటు మేయర్ శిరీష , డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పాల్గొంటారని తెలిపారు .ఈ కార్యక్రమాన్ని తిరుపతి వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అరాచక పాలనకు త్వరలోనే చరమగీతం

గుడిపల్లి బహిరంగ సభలో చంద్రబాబు
పోలీసుల తీరు నిరసిస్తూ రోడ్డుపై నిరసన
కుప్పం నియోజకవర్గంలో ముగిసిన పర్యటన


ప్రసంగిస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి - గుడిపల్లి (చిత్తూరు జిల్లా)


చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలో మూడు రోజుల పర్యటన ఉద్రిక్తతల నడుమే సాగింది. మూడో రోజు శుక్రవారం చంద్రబాబునాయుడు గుడిపల్లి మండలంలో పర్యటించారు. టిడిపి నాయకులు రైల్వే గేటు సమీపంలో భారీ స్వాగత ఏర్పాట్లు చేసి క్రేన్ ద్వారా భారీ గజమాలను ఆయనకు అలంకరించారు. మూడు రోజుల తన పర్యటనకు అడుగడుగునా ఆటంకం కలిగించిన పోలీసుల తీరును నిరసిస్తూ చంద్రబాబు కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుల అరాచకం వెనుక సైకో జగన్మోహన్‌రెడ్డి ఉన్నాడని, పోలీసులకు అసలు మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అరాచక పాలనకు త్వరలోనే చరమగీతం పాడాలన్నారు. తన నియోజకవర్గంలో తనను అడ్డుకోడానికి సిగ్గనిపించడం లేదా? అని మండిపడ్డారు. మీరు ఎంత ఆపితే ప్రజలు అంతగా తిరగబడతారన్నారు. తనను శారీరకంగానే ఇబ్బంది పెడతారని, ప్రజల కోసం ప్రాణాలైనా ఇచ్చే సంకల్పం తనదన్నారు. వేలాదిమంది పోలీసులు వచ్చారని, మేమేమైనా టెర్రరిస్టులమా? నన్ను పంపేయాలని చూస్తే మిమ్మల్నే పంపిస్తా అని హెచ్చరించారు. వైసిపి నేతలు రోడ్డుషోలు, సభలు పెట్టుకోవచ్చా? అని ప్రశ్నించారు. సిఎం జగన్‌కు భయం పట్టుకుందని, హద్దులు దాటిన వాళ్లకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ప్రజాస్వామ్యంపై దాడిచేస్తే భూస్థాపితం చేస్తానన్నారు. పేదల రక్తం తాగే జలగ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తన ప్రచార రథానికి లైసెన్స్ ఉందన్నారు. తప్పుచేసిన వాళ్లందరినీ బట్టలు విప్పి నడిరోడ్డుపై తిప్పే రోజు వస్తుందన్నారు. పుంగనూరు పుడింగికి కుప్పంలో పెత్తనం ఏంటన్నారు. నల్లచట్టాన్ని తీసుకొచ్చి తన నియోజకవర్గంలోనే తిరగకుండా చేశారని, వీటన్నింటికీ సమాధానం 2024లో ఉంటుందన్నారు. కేవలం 20 కోట్ల రూపాయల హంద్రీనీవా పెండింగ్ పనులు చేయలేకపోతున్నారన్నారు. బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌కు, జగన్ తమ్ముడికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, తిరుపతి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, పులివర్తి నాని, గాలి భానుప్రకాష్, మాజీ ఎంఎల్‌సి గౌనివారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

తరుము కొస్తున్న పరీక్షలు

బోధనలో వెంటాడుతున్న సమస్యలు
పోస్టుల భర్తీపై స్పష్టత కరువు
ఆందోళనలో పదో తరగతి విద్యార్థులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పదవ తరగతి పరీక్షలు తరుముకొని వస్తున్నాయి ఇప్పటివరకు సిలబస్ పూర్తి కాకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యా సంవత్సరం ఆలస్యంగా ప్రారంభం కావడం, నూతన విద్య విధానం పాఠశాలలో మూడు, నాలుగు ,ఐదు ,తరగతుల విలీనంలో చెలరేగిన గందరగోళం. ఉపాధ్యాయుల కొరత, బదిలీల ప్రమోషన్ లో జాప్యం తదితర అంశాల్లో పదవ తరగతి విద్యార్థులకు అనేక సమస్యలు ఎదురయ్యాయి. పలు సమస్యలతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధానంగా ఉన్నత పాఠశాలలో పోస్టుల సర్దుబాటైన విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్పత్తిలో లేకపోవడం వల్ల ఉపాధ్యాయుల కొరత వెంటాడుతుంది. కొన్ని పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఎక్కువగా ఖాళీలు ఉండగా, ఎస్ జి టి ఉపాధ్యాయులతోనే బోధన కొనసాగిస్తున్నారు .కొన్ని పాఠశాలలో సబ్జెక్టులకు ఉపాధ్యాయుల కొరత ఉండగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే వారితో తాత్కాలికంగా బోధిస్తున్నారు. ప్రస్తుతం హైకోర్టు స్టే వల్ల ఉపాధ్యాయుల బదిలీలు నిలిచిపోయాయి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 5వేల మంది బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు వీరిలో సుమారు 2వేల మంది ఉపాధ్యాయులు బదిలీలు తప్పనిసరి గా తేల్చారు .జిల్లా వ్యాప్తంగా 2500 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. జనవరి చివరి నాటికి దాదాపు సిలబస్ పూర్తి చేసుకుని



పున్నశ్చరణ తరగతులు నిర్వహించాల్సి ఉండగా ఉపాధ్యాయులు లేని పాఠశాలలో ఇంకా 70 శాతం కూడా సిలబస్ పూర్తికాని పరిస్థితి ఏర్పడింది. ప్రధానోపాధ్యాయులు సబ్జెక్టు ఉపాధ్యాయులు శ్రద్ధ చూపిన పాఠశాలల్లో మాత్రమే 70% సిలబస్ పూర్తి అయినట్లు తెలుస్తుంది పరీక్షలకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. జనవరి చివరి కల్లా సిలబస్ పూర్తి చేసుకుని ప్రీ ఫైనల్ పరీక్షలకు సిద్ధం కావాల్సిన విద్యార్థులు ప్రస్తుతం ఇంకా పాఠాలు నేర్చుకునే పనిలో ఉన్నారు. జనవరి మొదటి వారం మొత్తం సమ్మేటివ్ వన్ పరీక్షలకు ఆ తర్వాత సంక్రాంతి సెలవులతో దాదాపు 18వ తేదీ వరకు బోధన తరగతులు అవకాశం లేదు. మరో పది రోజుల్లో ఫిబ్రవరి చివరి కల్లా మొత్తం సిలబస్ పూర్తవుతుందా లేదా అనే సమస్య విద్యార్థులను తల్లిదండ్రులను ఆందోళన గురిచేస్తుంది. జిల్లాలో చాలా పాఠశాలలో సబ్జెక్టులకు వారీగా ఉపాధ్యాయులు సర్దుబాటు ప్రక్రియ తీవ్ర ఆలస్యమైంది. విద్యా సంవత్సరం ప్రారంభం కావడం ముందే చేయాల్సిన బదిలీల ప్రక్రియను డిసెంబర్లో చేపట్టడం వల్ల చాలామంది ఉపాధ్యాయులు ఈ అంశంపై దష్టి సారించారు. జిల్లాలో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ ప్రక్రియ ప్రారంభం కాలేదు .మరోవైపు బదిలీల తర్వాత కొన్ని పాఠశాలల్లో పోస్టులు భర్తీ అవుతాయని భావించిన ఉన్నత పాఠశాలలో కీలకమైన సబ్జెక్టులో పూర్తిస్థాయి ఉపాధ్యాయులు వస్తారా లేదా అనే సందేహాలు ఉన్నాయి. విద్యార్థులు పెరిగిన చోట ఉపాధ్యాయులను పెంచడం తగ్గిన చోట తగ్గించడం తదితర ప్రక్రియలతో బోధనకు ఆటంకం ఏర్పడింది. సబ్జెక్ట్ టీచర్లు సర్దుబాటు కూడా సరిగా జరగలేదు. ఇప్పటికే జిల్లాలో కొన్ని పాఠశాలలో సబ్జెక్టు టీచర్ లేక విద్యార్థులు రోడ్డు ఎక్కిన పరిస్థితి ఉంది. ఖాళీల భర్తీకి ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. బదిలీలు పదోన్నతులు తర్వాత స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరంలో సిలబస్ పూర్తి చేయడం ఉపాధ్యాయులు సర్దుబాటు, బదిలీల ప్రక్రియ విద్యాశాఖ అధికారులు కూడా కత్తి మీద సాముగా మారుతుంది.

మానవీయ కోణంలో 'యువజనోత్సవ' ప్రదర్శనలు

ప్రజాశక్తి - క్యాంపస్

యూత్ ఫెస్టివల్ చివరి రోజు మైమ్‌లో ఆసక్తికరమైన ప్రదర్శనలు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగాయి. అనేక విశ్వవిద్యాలయాల ప్రధాన ఇతివత్తం మహిళలపై అకత్యాలు పై ప్రదర్శించారు. సామాజిక హింస, గహ హింసతో సహా, మహిళలపై హింస గురించి యువత తెలుసుకోవడం ఎంత ముఖ్యమైనదో ఇది చూపిస్తుంది. కేరళ యూనివర్సిటీ ఆఫ్ ఫిషరీస్ అండ్ ఓషన్ స్టడీస్, ప్రమాదం అనిశ్చితితో నిండిన మత్స్యకారుల కష్ట జీవితాలపై మైమ్‌ని ప్రదర్శించింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జంగిల్ అనే థీమ్‌పై మైమ్‌ను ప్రదర్శించింది, వేటగాళ్లు పైనాపిల్స్‌లో బాంబులు ఉంచడం ద్వారా ఏనుగుల ప్రాణాలను ప్రమాదంలో పడేసే వాస్తవ కథ ఆధారంగా. వన్యప్రాణుల సంరక్షణ ముఖ్యమని మైమ్ సందేశం ఇచ్చింది.

కేరళ విశ్వవిద్యాలయం, పవర్ ఆఫ్ శక్తి, ఒక మహిళ తనపై జరిగే అఘాయిత్యాలను ఎలా అధిగమించగలదో అనే మైమ్‌ను



ప్రదర్శించింది. కర్నాటిక్. హిందుస్థానీ సంగీతంలో గాయకులు ప్రదర్శన ఇవ్వడంతో క్లాసికల్ వోకల్ సోలో రోజులో మరొక హైలైట్ అయింది. కన్నూర్ యూనివర్శిటీకి చెందిన విజువల్లీ ఛాలెంజ్డ్ విద్యార్థి విష్ణు ప్రియ కర్ణాటక సంగీతంలో శ్రావ్యంగా పాడి హైలైట్ సింగర్ అయింది. గిరిజన జానపద నత్యంలో 12 బందాలు పాల్గొన్నాయి. ఇది మొత్తం యూత్ ఫెస్టివల్‌కే హైలైట్‌గా నిలిచింది. పాల్గొనే బందాలు తమిళనాడు, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ నుండి వారి సంస్కతి, సంప్రదాయాలలో గిరిజన నత్యాన్ని ప్రదర్శించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వారు గంగమ్మ జాతరలో గిరిజన జానపద నత్యాన్ని ప్రదర్శించారు. భారతీదాసన్ విశ్వవిద్యాలయం గరగట్టంలో జానపద నత్యాన్ని ప్రదర్శించింది. మెహందీ, కార్టూనింగ్, ఇన్స్టాలేషన్ (బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్) ఈవెంట్స్ లో విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు. రేపు జరగనున్న సమ్మేళనం కార్యక్రమంలో విజేతలందరికీ వ్యక్తిగతంగా బహుమతులు ఇవ్వనున్నారు. ప్రతి ఈవెంట్‌లో ఛాంపియన్‌షిప్ అంటే సాహిత్యం, సంగీతం, నత్యం, థియేటర్ లలిత కళలు అందించబడతాయి. యూత్ ఫెస్టివల్‌లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ఇవ్వనున్నారు.

తిరుపతి జిల్లా ఫ్యాప్టో ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా ఫ్యాప్టో ఎన్నికలు స్థానిక పెద్దకాపు లేఔట్ లోని యుటిఎఫ్ కార్యాలయంలో ఎన్నికల అధికారి రాష్ట్ర ఫ్యాప్టో నాయకులు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి సమక్షంలో జరిగాయి. ఫ్యాప్టో(ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) తిరుపతి జిల్లా చైర్మన్ గా కే.ముత్యాల రెడ్డి (యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి), సెక్రటరీ జనరల్ గా వి.హరికష్ణ రెడ్డి(ఎస్.ఏ.ఏ.ఏ.పి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కో చైర్మన్లుగా టి.విశ్వనాథ్ (బిటిఎ), ఆర్.అబ్దుల్ గఫూర్ (ఆర్‌యుటిఎ), డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా యువ మురళి (ఎస్‌టియు), బి. మురళీకష్ణ (ఎపిటిఎఫ్ 257), ఎస్. వెంకటముని (ఎపిటిఎఫ్ 1938), కార్యదర్శులుగా కే.వెంకటరమణ, బి.లక్ష్మయ్య, ఎన్నికయ్యారు. ఫ్యాప్టో జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా జీ.జే.రాజశేఖర్, టి.శ్రీనివాసులు, బి బాలసుబ్రహ్మణ్యం, ఎస్.కె బాబు, బి మునిరత్నం, పి సిద్దయ్య, జె వెంకటరావు, మన్సూర్ ఎన్నికైనట్లు ప్రకటించారు. సందర్భంగా




రాష్ట్ర ఫ్యాప్టో నాయకులు చిరంజీవి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల పరిష్కార నిమిత్తం ఐక్య ఉద్యమాల ఆవశ్యకతతో ఫ్యాప్టో ఏర్పడిందని, సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి ఉద్యమాలే ధ్యేయంగా ఫ్యాప్టో నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు. బదిలీలలో ఏ పోస్ట్ బ్లాక్ చేయకూడదని ఎనిమిది లేదా ఐదు సంవత్సరాలు పూర్తికాకుండా రేషనలైజేషన్ బదిలీ పొందే వారికి పాత స్టేషన్ పాయింట్లు ఇవ్వాలని, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని, జీవో 187, 190 లోని అసంబద్ధాలను తొలగించాలని, సిఫార్సు బదిలీలు చేయకూడదని డిమాండ్ చేశారు.

యూరియా సరఫరా చేయాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియాను ప్రభుత్వం సరఫరా చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో పండించే పంటల్లో 70 శాతం ఇక్కడే పండిస్తారనీ, రైతులను ఆదుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఏ ఒక్కటి అందుబాటులో లేవనీ, మాండుస్ తుఫాన్ వల్ల నష్టపోయి, ప్రస్తుతం పంటలు సాగు చేస్తున్న రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. మాండూస్ తుఫాన్ తుపాన్ బాధితులకు పరిహారాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. యూరియా కోసం రైతులు దుకాణాలు చుట్టూ ప్రదక్షిణలు చేయడం బాధాకరమన్నారు.

అమ్మవారి సేవలో మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

ప్రజాశక్తి - తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి టిటిడి బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఆగమ సలహాదారు శ్రీనివాస్చార్యులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనము చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీజీవో మనోహర్, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏవీఎస్ఓ శైలేంద్ర బాబు, ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆగమ సలహాదారు శ్రీనివాస్చార్యులు, విఐ రామ్మోహన్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, దామోదర్, అశోక్, ఆలయ అర్చకులు బాబుస్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణల పర్వం

షాపులకు నీరు, విద్యుత్ సదుపాయం
నిద్రావస్థలో పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి - ఓజిలి

'ఇక్కడి స్థలం నీది...అక్కడ స్థలం నాది... ఎవరికి వారు వారి వాటాలు వేసుకుంటూ ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణల పర్వం కొనసాగిస్తున్నారు.. అధికారులు నిద్రావస్థలో ఉండడంతో కబ్జాదారులకు సులువయ్యింది. దర్జాగా ఆక్రమణదారులు ఇష్టం వచ్చినట్లు పాగా వేసి, ఏకంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోవడమే గాకుండా అద్దెలకు ఇచ్చి మరీ సొమ్ము చేసుకుంటున్నారు. ఆక్రమణలు బహిరంగంగానే కనిపిస్తున్నా అధికారుల మౌనం స్థానికంగా విమర్శలున్నాయి. దుకాణదారుల నుంచి మామూళ్లందుతున్నాయన్న ఆరోపణలూ లేకపోలేదు. ఈ లోగుట్టు సంబంధిత అధికారులకే తెలియాల్సి ఉంది.

ఓజిలి మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు ప్రజా రవాణా నిమిత్తం ప్రభుత్వం ఆర్టీసీ కోసం కొంత స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కబ్జాదారులు ప్రవేశించి శాశ్వత దుకాణాలు ఏర్పాటు చేసుకొని వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మండల కేంద్రం నడిబొడ్డున ఇంత తతంగం జరుగుతుంటే ప్రభుత్వ అధికారులు ఆక్రమణదారులపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వ స్థలాలను వాటాలు వేసుకొని పంచుకోవడమే కాకుండా వ్యాపారాలు కొనసాగిస్తుంటే ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంలో నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారికి పంచాయతీ నీటి సదుపాయం కల్పించడం మరో ఎత్తుగా మారింది. ఆక్రమణ దారులకు బాహాటంగానే నీటి సదుపాయాలు కల్పించి ప్రోత్సాహం కల్పిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించిన వారికి విద్యుత్ సదుపాయం,నీటి సదుపాయం, కలిపించ కూడదని నిబంధనలు ఉన్నాయి. వాటిని అధిగమించి పంచాయతీ అధికారులు అనుమతులు ఇవ్వడంతో ప్రభుత్వ స్థలాలు ఆక్రమదారుల పర్వం కొనసాగుతుంది. ఈ


ఇష్టారాజ్యంగా ఆక్రమణలు

ఆక్రమణలపై సర్వసభ్య సమావేశాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు ఈ సమస్యలను ఎత్తిచూపుతున్నప్పటికీ అధికారుల్లో చలనం కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. సర్వసభ్య సమావేశాలకు సంబంధిత అధికారులు డుమ్మా కొట్టడంతో సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి. అధికారులు సంయుక్తంగా సర్వేలు జరిపి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.!

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

మూడు నెలలుగా ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న మండల సర్వసభ్య సమావేశంలో ఎటువంటి సమస్యలు ప్రస్తావించకుండానే మమ అనిపించేశారు. ఎంపిపి పద్మప్రియ అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా నిర్ణయించిన సమయంలో సభను నిర్వహించకుండా ఎమ్మెల్యే కారణంగా ఉదయం నిర్వహించాల్సిన సభను మధ్యాహ్నానికి మార్పు చేశారు. దీంతో చాలామంది ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు. తూతూ మంత్రంగా సభను నిర్వహించడం వల్ల ఉపయోగం ఏంటని కొంతమంది సర్పంచులు ఎంపీపీని, ఎండిఓను నిలదీశారు. ప్రజాప్రతినిధులు సమన్వయం పాటించి సభను సజావుగా జరిగేలా చూడాలని ఆయన కోరగా కొంత గందరగోళం ఏర్పడింది. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల గురించి వివరించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా విద్యుత్ శాఖకు సంబంధించి మండలంలోని అన్ని పంచాయతీలలో సమస్యలు ఒక్కసారిగా వెల్లువెత్తాయి. సంబంధిత అధికారి సమావేశానికి హాజరు కాకపోవడం పై సర్పంచులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగిన విద్యుత్ అధికారులు స్పందించడం లేదని, ఇలానే ఉంటే విద్యుత్ బిల్లులను చెల్లించేది లేదని చెప్పారు. అనంతరం ముస్లిం పాలెం సర్పంచ్ అబ్దుల్ అలీ మాట్లాడుతూ తమ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం కొరకు స్థానిక ఎమ్మెల్యే భూమి పూజ చేసి రెండు సంవత్సరాల అవుతున్నా ఇప్పటికీ రోడ్డు పనులు చేపట్టకపోవడం ఏంటని అధికారులు నిలదీశారు. సరైన అంగన్వాడీ భవనం లేకపోవడంతో పిల్లలు గుడిసె ఇంట్లో ఉండవలసిన దయనీయ పరిస్థితి తమ ప్రాంతంలో నెలకొందని పై సమస్యలపై సంబంధిత అధికారులు చొరవ


సర్వసభ్య సమావేశంలో నిలదీతలు


చూపించి త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇటీవల కాలంలో డ్వాక్రా సంఘాలకు సంబంధించి పెద్ద మొత్తంలో జరిగిన మోసాలపై చర్చ జరగాలంటూ అంబురూ సర్పంచ్ సాయి రెడ్డి పట్టుబడ్డడంతో సభలో కొంత గందరగోళం ఏర్పడింది. అమాయక గిరిజన ప్రజల సొమ్మును కాజేసిన వారిని కాపాడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల కొత్తగా వచ్చిన ఏపీఎంను రాజకీయ ఒత్తిడితో 35 రోజులకే బదిలీ చేయడంపై వివరణ ఇవ్వాలని కోరారు. కొత్తగా వచ్చిన ఏపిఎం తిరుమల రాజు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఎంత మొత్తంలో మోసం జరిగిందో రాతపూర్వకంగా తమకు చూపించేంత వరకు ఇలాంటి సభలను నిర్వహించరాదని సర్పంచులు సభ నుండి వాక్ అవుట్ చేశారు. నామమాత్ర సర్వ సభ సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే ప్రజలు క్షమించరని ఇటువంటి సమావేశాలు నిర్వహించడం వల్ల ఉపయోగం ఎవరికి లేదని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గౌరీశంకర్ పాల్గొన్నారు.

లైంగిక వేధింపులే కారణమా..?

కొడుకు కోడలే ముద్దాయిలు : సిఐ

ప్రజాశక్తి - పిచ్చాటూరు

తండ్రిని భార్యతో కలిసి దారుణంగా హతమార్చి హత్య చేసి పాడు పడిన బావిలో పడేసి ఏమీ ఎరగనట్లు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హత్య కేసును నమోదు చేసిన పోలీసులు ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పుత్తూరు డిఎస్పీ రామరాజు ఆధ్వర్యంలో సిఐ సురేష్ కుమార్ పర్యవేక్షణలో పిచ్చాటూరు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి రామాంజనేయులు బందం దర్యాప్తు చేపట్టారు. హత్యకేసు ను ఛేదించిన పుత్తూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ శుక్రవారం పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు. సిఐ తెలిపిన వివరాలు మేరకు ఇలా ఉన్నాయి. పిచ్చాటూరు మండలం పులికుంద్రం గ్రామంలో గత సంవత్సరం జూలై 23వ తేదీన హత్య చేయబడిన తంగరాజు కేసును చేదించినట్లు పుత్తూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు. మతుడు తంగరాజ్ సత్యరాజును (28) అరుల్ జ్యోతిని (28) విచారించగా గ్రామంలో అక్రమ సంబంధం తో పాటు తన భార్య అరుణ్ జ్యోతి పై లైగింక వేధింపులు చేయడంతో భార్య తో కలసి హత్య చేసినట్లు సత్యరాజ్ నేరం అంగీకరించినట్లు చెప్పారు. తండ్రి పేరు మీద ఉన్న ఆస్థి బదలాయింపు చేయమని కోరగా సహజీవనం చేస్తున్న మహిళ పేరు మీద ఆస్తి మారుస్తానని చెప్పేవాడు. కోడలు దగ్గర ప్రస్తావనకు తీసుకొచ్చిన తంగరాజ్ కోడలు అరుల్ జ్యోతి తో 'నువ్వు నేను చెప్పినట్లు లైగింక సుఖం అందిస్తే ఆస్తి మీ పేరు మీద మారుస్తాను' అని చెప్పి పలుమార్లు అత్యాచారం చేసినట్లు నిందితులు పేర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయం గా భర్త సత్యారాజ్ తో మామ ప్రవర్తన పై చెప్పిన పట్టించుకోకుండా ఉండటంతో తంగరాజ్



హత్యకు గురైన తంగరాజు, నిందితులు

వేధింపులు ఎక్కవ కావడంతో తట్టుకోలేక ఆత్మహత్యే ఇక దిక్కు అని భర్త వద్ద బాధను వ్యక్తం చేసింది. భార్య ను లైగింక గా వేధిస్తున్న తంగారాజ్ కళ్లారా చూడండతో బాధ తట్టుకోలేక తండ్రి పై దాడి చేసి బయటకు తొసేశాడు. దీంతో తీవ్ర కోపోద్రిక్తుడై చంపాలనుకున్నా సత్య రాజ్ భార్య అరుల్ జ్యోతి నిర్ణయించుకున్నారు. జూలై 23వ తేదీ తంగరాజు కమ్యూనిటీ హాల్లో నిద్రిస్తుండగా కుమారుడు సత్యరాజు, కోడలు అరుల్ జ్యోతి కత్తితో నరికి హత్య చేసినట్లు తెలిపారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి ముద్దాయిలను రిమాండ్ కు తరలించినట్లు పుత్తూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు. హత్య కేసు ఛేదించడంలో పిచ్చాటూరు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, వడమాల పేట ఎస్సై రామాంజనేయులు, ఏ.ఎస్సై వెంకటరాజు, హెడ్ కానిస్టేబుల్ గోపి వెంకటముని క్రైం డిపార్ట్మెంట్ సిబ్బంది ఏ.ఎస్సై భక్తవత్సలం రాజు, హెడ్ కానిస్టేబుల్ రవి ప్రకాష్, కానిస్టేబుల్ దామెదరం, మెహన్, నరేశ్, ఉదయ్, గిరి, మునయ్య, రామచంద్రన్, సుధాకర్, ఓంకార్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు రక్తహీనత లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీహెచ్‌వో స్వాతి, సూపర్‌వైజర్ లలిత అన్నారు. కేబీఆర్‌పురం, ఉత్తరపుకండ్రిగ గ్రామాల్లో అంశాలు కిశోర బాలికలు, గర్భిణులకు రక్త హీనతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలు, కోడిగుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు సీసీ గోపినాథ్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు రూప, వల్లియమ్మ, పద్మజ, ఉపాధ్యాయులు, సంఘమిత్రలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు: కిశోర బాలికలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని డీఎంహెచ్‌వో కార్యాలయ ప్రోగ్రాం అధికారి డాక్టర్ హరినాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన గూడూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాలికలు,గర్భిణులు, బాలింతలు రక్తహీనత లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో మెహబూబా, ఏఎన్ఎం సునీత కుమారి, అంగనవాడీ సూపర్‌వైజర్ మంజుల, కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సస్యరక్షణతో మామిడిలో దిగుబడులు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మామిడి పూతకు ముందే పొటాషియం నైట్రేట్ 10-15 గ్రాములు ఒక లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలని.. ఉద్యానవన శాఖ అధికారి వెంకటసౌజన్య సూచించారు. శుక్రవారం పుత్తూరు రూరల్ మండలంలోని కేబీఆర్ పురం గ్రామంలో మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవనశాఖ అధికారిణి మాట్లాడుతూ అధికారుల సూచనల మేరకు మందులు వాడాలని..అధిక మోతాదులో మందులు వాడినా ఉపయోగకరం ఉండదని.. దిగుబడులు తగ్గే అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో మామిడి రైతులు పాల్గొన్నారు.

వార్షిక విద్యా ప్రణాళికపై సమీక్ష

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో శుక్రవారం 2023-2024 వార్షిక విద్యా ప్రణాళిక కోసం ప్రధానోపాధ్యాయులతో ఎంఈవో భువనేశ్వరి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి పూర్తి వివరాలను జిల్లా అధికారులకు అందజేయాలని తెలిపారు. అలాగే పాఠశాలల అభివృద్ధికి కావాల్సిన వాటిని అందులో పొందుపరచాలని కోరారు. ముఖ్యంగా ఏదైనా గ్రామంలో 25 మంది చదువుకునే పిల్లలుండి ఆ గ్రామంలో పాఠశాల లేకపోతే కొత్తగా పాఠశాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది మాధవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం (ఆపాస్) పుత్తూరులోని ఉప విద్యాశాఖాధికారి కార్యాలయంలో డైరీలు, క్యాలెండర్లను డీవైఈవో రఘురామయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొరస్వామి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబిరెడ్డి, చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షులు మేకల సుబ్రమణ్యం, ఆపస్ జిల్లా సహాధ్యక్షులు ప్రసాద్‌రాజు, ఆపస్ నాయకులు ధనంజయులు, షణ్ముగం, విజయ్, లత, శేఖరాచారి, సుబ్రమణ్యం, తేజోమూర్తి, చక్రపాణి, గిరి, నీలం సౌజన్య, రవి, చెన్నకేశవులు, తులసిరాం, గిరి, శ్రీరాములు, గజరాజన్, శ్రీరేఖ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'సైనిక్-2023' మోడల్ టెస్టుకు స్పందన



ప్రజాశక్తి- క్యాంపస్ : స్థానిక వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ మోడల్ టెస్టుకు రాష్ట్ర నలుమూలల నుంచి 689 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని విశ్వం విద్యాసంస్థలు అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో జనవరి 8న జరుగు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్షను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23 నుంచి ఎంఎంసీఏ క్రికెట్ పోటీలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఎంఎంసీఏ టీ-20 క్రికెట్ టోర్నీ పోస్టర్లను స్థానిక వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 23వ తేదీ నుంచి టోర్నీ ఎంట్రీలు ప్రారంభమవుతాయని, 26వ తేదీన టోర్నీని ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తిరుపతి జిల్లా వాసులు మాత్రమే ఈ టోర్నీకి అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్తు, ఆర్గనైజర్స్ మురళి, మోహన్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల శ్రేయస్సుకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి-ఓజిలి: పేదరికాన్ని అధిగమించేలా పేదలకు సంక్షేమ పథకాలు అమలును తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వహిస్తుందని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ఓజిలి మండల కేంద్రంలో వైసీపీ సీనియర్ నాయకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్, పధ్వీ కష్ణయాదవ్, సర్పంచ్ గోవిందయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ లాజరస్ , ఎంపీడీవో రజనీకాంత్, సీఐ సోమయ్య, ఎస్ఐ కృష్ణారెడ్డి, జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి, ఉచ్చూరు శోభారాణి , దామోదర్ రాజు , ఈశ్వర్ రాజు చంద్రరాజు, వార్డ్ మెంబర్ ఖాజా, సర్పంచ్ ప్రభాకర్‌రాజు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-గూడూరు: రాష్ట్రంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు భూ పంపిణీ పారదర్శకంగా చేపట్టనున్నట్లు గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు అన్నారు. ఇందుకోసం వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా, డివిజనల్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో ఆర్డీవో కిరణ్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వరప్రసాదరావు, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్హులైన




పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు సంక్రాంతిలోపు భూ పంపిణీ చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా, డివిజన్ సభ్యులతో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన 25 అంశాలపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి చర్చించామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా, డివిజనల్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రబాబు వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తుగ్లక్ నియంత పాలన జరుగుతోంది..!



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య పాలన లేదని, తుగ్లక్ నియంత పాలన కొనసాగుతుందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు పట్టణంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జీవో నంబరు ఒకటి అడ్డంపెట్టుకుని కుప్పంలో మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేగా ఉన్న నారా చంద్రబాబునాయుడి పర్యటనను అడ్డుకోవడం, కార్యకర్తలపై లాఠీఛార్జీ చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ వాళ్లుఇష్టారాజ్యంగా ర్యాలీలు, సమావేశాలు పెట్టుకోవచ్చా అని ప్రశ్నించారు. ప్రజల డబ్బుతో జీతాలు తీసుకుంటున్న పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించాల్సింది పోయి వైసీపీ పార్టీకి ఊడిగం చేసే పరిస్థితి చూస్తున్నామని వాపోయారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే నోరు పారేసుకుని ఏదిపడితే అది మాట్లాడటం కాదని.. నగరికి ఏం చేశారో చెప్పాలని.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. నగరికు పట్టిన దరిద్రాన్ని వదిలించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ధనపాల్, చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ డి.ఎస్.గణేష్, రూరల్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, బాలాజీ, మణి, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు శ్రీరామ్, పట్టణ యువత అధ్యక్షులు హరి, విక్కీ, ఏలుమలైరెడ్డి, హమీద్, సబ్దార్, నవీన్, హరీష్, పార్థిబన్, కష్ణకుమార్ పాల్గొన్నారు.

త్వరలోనే రాష్ట్రంలో వైసీపీ పాలనకు చరమగీతం



ప్రజాశక్తి-గూడూరు: రాష్ట్రంలో రాక్షస పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'ఇదేమి ఖర్మ..మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని రైతు బజారు పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి.. ఈ రాక్షస ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లో పట్టణంలో ఎక్కడా అభివద్ధి జరగలేదని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు ఓం ప్రకాష్, పూర్ణచంద్ర, పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మన్నెమాల సుబ్బయ్య, నాయకులు నరసింహులు నాయుడు, చెంచురామయ్య, నాయికులు తదితరులు పాల్గొన్నారు.

వరిలో కాంప్లెక్స్ ఎరువులు వాడాలి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని వేడాం సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ఆత్మ (చిత్తూరు) ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం తిరుపతి డి.డి.ఏ రత్నం ప్రసాద్ మాట్లాడుతూ రైతులు వరి పంట నాటిన 20 రోజులలోపే కాంప్లెక్స్ ఎరువులు వాడాలని సూచించారు. 20 రోజుల తర్వాత యూరియా, పొటాషియం వేయాలన్నారు. ఎక్కువగా ఎరువులు వాడకంతో భూసారం తగ్గిపోయి పంట దిగుబడిలో తీవ్ర నష్టం చోటు చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.ఎస్ చౌదరి మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వనరుల కేంద్రం అధికారి వేణుగోపాల్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది శైలజ, శివప్రసాద్, బాలు నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజాశక్తి- రేణిగుంట: రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుత్తా మునిరత్నం 87వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్, ఇందిరానగర్ కరకంబాడి కార్యాలయంలో రాస్ శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి విశేష స్పందన లభించింది. అనంతరం 20 మందికి ఉచితంగా బియ్యం, పప్పు, నూనె, 25 మందికి దుప్పట్లు, ఇద్దరికి టైలరింగ్ మిషన్లను అందించారు. కరకంబాడి ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుతున్న పిల్లలలో కొంతమంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు, వైద్యులు డాక్టర్ నందిని, డాక్టర్ సమీరా, దినేష్, సంఘాల క్లస్టర్ లీడర్లు, ట్రస్టీలు సుబ్బరత్నమ్మ, సుజాత, నిత్య సుధా, శ్యామల, ట్రస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, సిబ్బంది వెంకట్ కుమార్, గౌతమి, ఇందుమతి, జ్యోతి, నాగమణి, స్వాతి, శంకరయ్య పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో డిప్యూటీ సీఎం సత్యనారాయణ



ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఏవీఎస్ఓ శైలేంద్ర బాబు, ఏఈవో ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ మధుసూదన్, రామ్మోహన్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, దామోదర్, అశోక్, ఆలయ అర్చకులు బాబుస్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా ఉంచాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: జిల్లాలో రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా ఆర్‌బీకేలను ప్రారంభించినా అందులో ఒక బస్తా యూరియా దొరకని పరిస్థితి నెలకొందన్నారు. వర్షాలు లేటుగా కురిసినందున రైతులు విస్తారంగా వరి పంట సాగు చేసి యూరియా కోసం నానా తిప్పలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు ఒకవైపు స్టాక్ ఉందని చెబుతూనే గ్రామాల్లో ఆర్బీకేలకు బస్తా కూడా పంపిణీ కాని వైనాన్ని చూస్తున్నామని.. వ్యవసాయ శాఖ అధికారులు మోసపూరితమైన ప్రకటనలతో రైతులను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే జిల్లాస్థాయి అధికారులు స్పందించి ప్రతి మండలంలోని ఆర్‌బీకేలకు యూరియా, డీఏపీ, పొటాష్‌లను తక్షణమే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పురుగులమందులను సబ్సిడీతో మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కంబోడియా దేశంలోని వర్సిటీతో ఒప్పందం

ప్రజాశక్తి-క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలోని సౌత్ ఈస్ట్ ఏషియన్ స్టడీస్ విభాగపు ఆచార్యులు ఎం. పద్మజ కంబోడియా దేశంలోని యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియా తో పరిశోధన అంశాలలో అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు వర్సిటీ ఉప కులపతి ఆచార్య కె.రాజారెడ్డికి అవగాహన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంబోడియా దేశంలోని ఆంగ్కోరు వాటి దేవాలయంలోని వివిధ శిల్పాలు పరిస్థితులు తిరుమలలోని వేంకటేశ్వర స్వామి గుడి కళారూపాలు సారూప్యం ఉన్నాయని పరిశోధన నిమిత్తం ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు.

ఇండోర్ స్టేడియం పూర్తి చేయాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఇండోర్ స్టేడియం పనులు గడువు లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. ఇందిరా మైదానం వద్ద నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. పనులు చాలా ఆలస్యంగా జరుతుండడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని లేకుంటే బిల్లు మంజూరు చేయనని హెచ్చరించారు. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఈ ఇండోర్ స్టేడియంలో షటిల్, కబాడి, బాస్కెట్ బాల్, జిమ్నాయిజం కోర్టులు ఉంటాయన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి ఇండోర్ స్టేడియం ను క్రీడాకారులకు అందుబాటులో కి తెస్తామన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ భాలాజీ, అనిల్, కాంట్రాక్టర్ ఉన్నారు.

పాడియాట్రి ఇన్‌స్టిట్యూట్ చెన్నైలో ప్రారంభం



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ప్రపంచ శ్రేణి డయాబెటిక్ ఫుట్, పాడియాట్రీ ఇన్‌స్టిట్యూట్‌ను అత్యంత అందుబాటు ధరలో చెన్నయ్‌లో అనుభవశాలి డాక్టర్ రాజేష్ కేశవన్ ప్రారంభించారు. ఈ అత్యాధునిక సదుపాయంలో ఉన్న గెయిట్ ఎనాలిసిస్ ల్యాబ్‌ను పీ కె శేఖర్ బాబు ప్రారంభించారు. రాకేష్ ఝున్‌ఝున్‌వాలా విగ్రహాన్ని రేఖా ఝున్‌ఝున్‌వాలా ఆవిష్కరించడంతో పాటుగా హైపర్ బేరిక్ ఆక్సిజన్ థెరపీ (హెచ్‌బీఓటీ), ఆపరేషన్ థియేటర్, ఐసీయు కాంప్లెక్స్‌లను సైతం ప్రారంభించారు. దాదాపు 30వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 50కు పైగా పడకలు, రెండు ఆపరేషన్ థియేటర్లు, క్యాథ్‌ల్యాబ్‌తో పాటుగా 10 పాడియాట్రీ కన్సల్టేషన్ రూమ్‌లు సైతం పాదాల సమస్యలకు చికిత్సనందించడం కోసం అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులో ఉంటాయి. కార్యక్రమంలో రాకేష్ ఝున్‌ఝున్‌వాలా అంపుటేషన్ ప్రివెన్షన్ సెంటర్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కేశవన్, ఇతర అతిథులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం


ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: గత 30 ఏళ్లుగా రోడ్డుకోసం చిన్నగొట్టిగల్లు కొత్తకాలనీ వాసులు చేసిన ప్రయత్నాలు ఇప్పటికి ఫలించాయి. సర్పంచ్ మనోహర్, నాయకులు కలిసి ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.38 లక్షల తుడా నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు అనుమతి మంజూరు చేయించారు. మంజూరైన కాలనీకి డ్రైనేజీ, బీటీ రోడ్డు పనులను ఎంపీపీ ప్రారంభించారు.

కోట ఆక్రమణల తొలగింపుపై కసరత్తు



ప్రజాశక్తి - కోట: పట్టణంలో ఆక్రమణల తొలగింపుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కిరణ్ కుమార్ కోట పట్టణ అభివద్ధి కొరకు ప్రత్యేక కసరత్తు చేస్తున్నారు. కోట పట్టణ ప్రజలతో పాటు కోట మండల ప్రజలు పడుతున్న కష్టాలను ఆయన గుర్తించారు. ఆర్డీవో స్వయంగా వచ్చి కోట రోడ్లను పరిశీలించారు. రోడ్లు అభివద్ధి చేయాలి అంటే ముందుగా కోట క్రాస్ రోడ్డు నుండి కోట కొత్త చెరువు వయా దాదారాయి గుంట వరకు రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలి. ఆ తరువాత రోడ్లు వేస్తే ప్రజల కష్టాలు తీరుతాయని అంచనా వేసి కోట గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టాలనుకున్నారు. తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ భవానీ, కోట గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టే విధంగా చర్యలు తీసుకొని కార్యక్రమంచేపట్టి ఆక్రమణలు తొలగింపుకు గడువు ఇచ్చారు. ఆ తరువాత కొంతమంది రాజకీయ నాయకుల జోక్యంతో ఆక్రమణల తొలగింపుకు బ్రేక్ పడింది. కోట ప్రజలు కాస్త నిరుత్సాహం చెందారు. కానీ డైనమిక్ అధికారి ఆర్డీవో కిరణ్ కుమార్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుపడి రాజకీయ నాయకులను మెప్పించి 2023 నూతన సంవత్సరంలో కోట ప్రజలకు శుభవార్త చెప్పారు. జనవరి 9న సోమవారం కోట మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద కోట మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి స్పెషల్ గ్రీవెన్స్ కార్యక్రమం చేపట్టారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం10 గంటల నుండి గ్రీవెన్స్ కార్యక్రమం 2 గంటల వరకు నిర్వహిస్తారు. ఆ కార్యక్రమం పూర్తి అయిన వెంటనే మధ్యాహ్నం 2 గంటల నుండి కోట పట్టణ ఆక్రమణలు తొలగింపు పై అఖిల పక్షసమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో కిరణ్ కుమార్ తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో కోట మండలంలో ఉన్న భూ సమస్యల పై అర్జీలు సేకరణ పలు సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. మధ్యాహ్నం జరిగే అఖిలపక్ష సమావేశానికి వ్యాపారస్తులు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు, సంబంధిత అధికారులు హాజరు కావాలనీ ఆర్డీవో కోరారు.

రేపు గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్ష



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఈ నెల 8 న ఆదివారం జిల్లాలో ఏపిపిఎస్సి గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్ష 14 కేంద్రాల్లో 7915మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, చిన్నపొరపాటుకు తావివ్వరాదని రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం స్థానిక ఆర్డిఒ కార్యాలయంలో ఏపిపిఎస్సి గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణపై కోఆర్డినేటర్, రెవెన్యూ డివిజనల్ అధికారి , ఏపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్.వెంకట రావు ,సెక్షన్ ఆఫీసర్ ఐ.జయలక్ష్మి లు కలసి జిల్లా లైజనింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ ఏపిపిఎస్సి గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్ష రెండు సెషన్స్ లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12వరకు , 2 నుండి సాయంత్రం 4 గంటలవరకు నిర్వహణ వుంటుందని, పరీక్షల కస్టోడియన్‌గా ఆర్డిఒ కనకనరసా రెడ్డి వ్యవహరిస్తారని అన్నారు. అభ్యర్థుల సహాయం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని, నెంబర్లు లక్ష్మినారాయణ డి టి : 94932 24133, చెంచయ్య : 96769 28804, రాజ్ కుమార్ : 96425 30032 సందేహాలను నివత్తి చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షా సమయానికి గంటముందు నుండి అనుమతి ఉంటుదని , అలాగే 15 నిముషాల ముందు ప్రధాన గేట్లు మూసివేస్తారని, ఆపై ఎట్టిపరిస్థిల్లో అనుమతి లేదని , ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని గమనించాలని అన్నారు. ఆర్టిసి పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు, ఎపి ఎస్ పి డి సి ఎల్ పరిక్షా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు.

గంగమ్మ ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) : తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవాలయ పున్ణనిర్మాణానికి శుక్రవారం స్థానిక శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పున్ణనిర్మాణానికి దాతలు కె.రుషిత 4.5 లక్షలు, సాయిరితేష్ రెడ్డి 50 వేల రూపాయలు విరాళంగా అందించారని ఆలయ ఛైర్మన్ కట్టా గోపియాదవ్, కార్యనిర్వాహణాధికారి ఎం.మునికష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్లు, టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, సీనియర్ నాయకులు, ధర్మకర్తలు వెంకటేశ్వరరావు, ధన శేఖర్, కృష్ణమ్మ, గీత, భారతి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

టిటిడి అతిథిగృహాల్లో చోరీల కలకలం

ప్రజాశక్తి-తిరుపతి బ్యూరో

తిరురుమల తిరుపతి అతిథిగృహాల్లో దొంగతనాలు కలకలం రేపుతున్నాయి. న్యూ ఇయర్, వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో పదిరోజుల పాటు రద్దీగా ఉండే రోజుల్లో దాదాపు 20 పైగా మొబైల్స్ అపహరణకు గురయ్యాయి. తిరుపతి విష్ణు నివాసంలో భక్తులు నిద్రిస్తున్న సమయంలో చోరీలు జరగడం గమనార్హం. సెక్యూరిటీకి ఫిర్యాదు చేసినా స్పందన లేదని భక్తులు వాపోతున్నారు. దీంతో చేసేదేమీ లేక పోలీసులను ఆశ్రయించారు. అలాగే లగేజీ సైతం చోరీ అయినట్లు తెలుస్తోంది.

తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఎక్కడెక్కడి నుంచో భక్తులు తిరుమలకు వస్తుంటారు. తిరుపతిలో దిగే భక్తులు అక్కడి నుంచి తిరుమలకు చేరుకుని ఆ ఏడుకొండలవాడిని దర్శించుకుంటూ ఉంటారు. తిరుమల చుట్టుపక్కల దర్శనీయ ప్రదేశాలు చాలా ఉన్న నేపథ్యంలో భక్తులు తిరుపతిలో బస చేసి వాటిని సందర్శిస్తూ ఉంటారు. అలాంటి యాత్రికుల కోసం నిర్మించిందే విష్ణునివాసం. శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుల కోసం తిరుపతి బస్ స్టాండ్ సమీపంలో విష్ణునివాసం గదులను టీటీడీ నిర్మించింది. తిరుమలలో యాత్రికుల రద్దీ తగ్గించడానికి విష్ణు నివాసం పేరిట వసతి గదులు నిర్మించారు. యాత్రికుల లగేజీ బ్యాగులు , సెల్ ఫోన్లు దాచుకోవడానికి ఇక్కడ లాకర్ల సౌకర్యం కూడా ఉంది. అయితే యాత్రికుల సౌకర్యం కోసం నిర్మించిన ఈ విష్ణునివాసంలో దొంగలు పడ్డారని భక్తులు ఆరోపిస్తున్నారు. విష్ణునివాసంలో బస చేస్తున్న యాత్రికుల ఫోన్లు, లగేజీ మాయమైపోతున్నాయి. ఇటీవలి కాలంలో సుమారు 20 ఫోన్లు వరకూ దొంగల చేతిలో పడ్డాయని తెలుస్తోంది. అలసి సొలసి విష్ణునివాసం చేరిన భక్తులు ఆదమరిచి నిద్రిస్తున్న సమయంలో దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. భక్తుల రద్దీతో లాకర్లు నిండిపోతున్న సమయంలో యాత్రికులు తమ లగేజీని బయటపెట్టుకుని రాత్రివేళల్లో నిద్రిస్తున్నారు. ఈ సమయంలోనే దొంగలు చోరీకి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గురువారం కూడా కొంతమంది యాత్రికుల ఫోన్లు మాయం అయ్యాయి. దీనిపై పోలీసులను ఆశ్రయించారు భక్తులు. విష్ణునివాసం సిబ్బందికి సమాచారం ఇచ్చినప్పటికీ సరిగా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని చెబుతున్నా నిర్వహణ అంతంత మాత్రంగా ఉందని తెలుస్తోంది.